# CLCI BIBLE INSTITUTE

Chrstianpet  NIDUBROLU

# A section of 8 phrases using the tetragrammaton Jehovah in OT with NT passages

**by Rev. David Koenig**

యెహోవా పరిశుద్ధపరచువాడు   యహ్వాహ్ మెక్డొష్కెమ్  Jehovah your Sanctifier  יהוה מקדשכם

Ex 31:12-13 నిర్గమ                                        Heb 13:12 హెబ్రి

Exo 31:12  మరియు యెహోవా మోషేతో ఇట్లనెనునీవు ఇశ్రాయేలీయులతోనిజముగా మీరు నేను
నియమించిన విశ్రాంతిదినములను ఆచరింపవలెను;

Exo 31:13  మిమ్మును పరిశుద్ధపరచు యెహోవాను నేనే అని తెలిసికొనునట్లు అది మీ తర తరములకు
నాకును మీకును గురుతగును.

Heb 13:12  కావున యేసుకూడ తన స్వరక్తముచేత ప్రజలను పరిశుద్ధపరచుటకై గవిని వెలుపట
శ్రమపొందెను.

---

యెహోవా స్వస్థపరచువాడు       యహ్వాహ్ రొఫేక్          Jehovah your Healer          יהוה רפאך

Ex 15:25-27 నిర్గమ                                        1 Pet 2:24    1 పేతురు

Exo 15:25  అతడు యెహోవాకు మొఱపెట్టెను. అంతట యెహోవా అతనికి ఒక చెట్టును చూపెను. అది ఆ నీళ్లలో
వేసిన తరువాత నీళ్లు మధురము లాయెను. అక్కడ ఆయన వారికి కట్టడను విధిని నిర్ణయించి, అక్కడ వారిని పరీక్షించి

Exo 15:26  మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధే
యులై ఆయన కట్టడ లన్నిటిని అనుసరించి నడచినయెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు
మీకు రానియ్యను, నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే అనెను.

Exo 15:27  తరువాత వారు ఏలీమునకు వచ్చిరి; అక్కడ పండ్రెండు నీటి బుగ్గలును డెబ్బది యీత చెట్లును ఉండెను.
వారు అక్కడనే ఆ నీళ్లయొద్ద దిగిరి.

1Pe 2:24  మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు
మన పాపములను మ్రానుమీద మోసి కొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి.

యెహోవా నా కాపరి            యహ్వాహ్ రోహ్వీ            Jehovah is my Shepherd            יהוה רעי

Ps. 23:1 కీర్తనలు            Jn 10:11 యోహాను

Psa 23:1 యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు.

Joh 10:11 నేను గొఱ్ఱలకు మంచి కాపరిని; మంచి కాపరి గొఱ్ఱలకొరకు తన ప్రాణము పెట్టును.

---

సైన్యములకు అధిపతి యైన యెహోవా            యహ్వాహ్ ట్సబోత్            Jehovah of Hosts            יהוה צבאות

1 Sam 1:3  1 సమూయేలు            Rev 19:13-16 ప్రకటన

1Sa 1:3 ఇతడు షిలోహునందున్న సైన్యముల కధిపతియగు యెహోవాకు మ్రొక్కుటకును బలి అర్పించుటకును
ఏటేట తన పట్టణము విడిచి అచ్చటికి పోవుచుండెను. ఆ కాలమున ఏలీయొక్క యిద్దరు కుమారులగు హొప్నీ
ఫీనెహాసులు యెహోవాకు యాజకులుగా నుండిరి.

Rev 19:13 రక్త ములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొని యుండెను. మరియు దేవుని వాక్యము అను
నామము ఆయనకు పెట్టబడియున్నది.

Rev 19:14 పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱము లెక్కి ఆయనను
వెంబడించుచుండిరి.

Rev 19:15 జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలు వెడలుచున్నది. ఆయన
యినుపదండముతో వారిని ఏలును; ఆయనే సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి

Rev 19:16 రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును అను నామము ఆయన వస్త్రముమీదను తొడమీదను
వ్రాయబడియున్నది.

---

యెహోవా సమాధానమిచ్చువాడు            యహ్వాహ్ షాలోమ్            Jehovah give you peace            יהוה שלום

Num 6:26 సంఖ్యా            Jn 14:27 యోహాను

Num 6:26 యెహోవా నీమీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయును గాక.

Joh 14:27 శాంతి మీ కనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను; లోకమిచ్చు నట్టుగా నేను

---

యెహోవా ఉన్నవాడు            యహ్వాహ్ షమ్మాహ్            Jehovah is there            יהוה שמה

Ez. 48:35 యెహెజ్కేలు            Mt. 28:20 మత్తయి

Eze 48:35 దాని కైవారము పదునెనిమిదివేల కొలకఱ్ఱల పరిమాణము. యెహొవా యుండు స్థలమని నాటనుండి ఆ పట్టణమునకు పేరు.

Mat 28:20 నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించి తినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను.

యెహోవా మన నీతి    యహ్వాహ్ ట్సిద్కేనూ    Jehovah our Righteousness    יהוה צדקנו

Jer. 23:6 యిర్మీయ    2 Cor. 5:21 2కొరింది

Jer 23:6 అతని దినములలో యూదా రక్షణనొందును, ఇశ్రాయేలు నిర్భయముగా నివసించును, యెహొవా మనకు నీతియని అతనికి పేరు పెట్టుదురు.

2Co 5:21 ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగాచేసెను.

యెహోవా నా ధ్వజము    యహ్వాహ్ నిస్సీ    Jehovah my Banner    יהוה נסי

Ex 17:15 నిర్గమ    Is 11:10 యెషయా, Jn 12:32 యోహాను

Exo 17:15 తరువాత మోషే ఒక బలిపీఠమును కట్టి దానికి యెహొవా నిస్సీ అని పేరు పెట్టి

Isa 11:10 ఆ దినమున ప్రజలకు ధ్వజముగా నిలుచుచుండు యెష్షయి వేరు చిగురునొద్ద జనములు విచారణ చేయును ఆయన విశ్రమస్థలము ప్రభావము గలదగును.

Joh 12:32 నేను భూమిమీదనుండి పైకెత్తబడినయెడల అందరిని నాయొద్దకు ఆకర్షించుకొందునని చెప్పెను.

CLCI BIBLE INSTITUTE NIDUBROLU